ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

జాతీయ వార్తలు

తేదీ 10-06-2025 సమయం 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. రక్షణ రంగంలో మార్పులు, ఉత్పత్తిలో ఆధునీకరణతో కూడిన స్వావలంభన సాధించడంపై తమ ప్రభుత్వం దృష్టి సారిస్తోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలిపారు.
2. యువత - సాంకేతిక ప్రతిభ ఆవిష్కరణల ద్వారా సమకాలీన సవాళ్లను పరిష్కరించడంలో భారత్ ప్రపంచ అగ్రగామిగా ఎదుగుతోందని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా అన్నారు.
3. భారత్ ప్రపంచ విద్యా కేంద్రంగా ఎదుగుతోందని కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ అన్నారు.
4. ఈ రోజు జరగాల్సిన ఆక్సియం-4 మిషన్ ప్రయోగం - వాతావరణం అనుకూలంగా లేని కారణంగా రేపు సాయంత్రానికి వాయిదా పడింది.

---------------------

**PM-DEFENCE SECTOR**

గత 11 సంవత్సరాలుగా భారతదేశ రక్షణ రంగంలో పరివర్తన, ఉత్పత్తిలో ఆధునీకరణ, స్వావలంబన సాధించడం రెండింటిపై ప్రభుత్వం దృష్టి కేంద్రీకరించిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలిపారు. దేశాన్ని బలోపేతం చేయాలనే ఉమ్మడి సంకల్పంతో దేశ ప్రజలు ఐక్యంగా నిలవడం ఆనందం కలిగిస్తోందని మోదీ ఒక సామాజిక మాధ్యమ పోస్టులో పేర్కొన్నారు.

**NSD**

---------------------------

**RAJNATH-DEFENCE**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో గత 11 సంవత్సరాలలో భారతదేశ రక్షణ రంగం - చారిత్రాత్మక పరివర్తన సాధించిందని - రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. ప్రధానమంత్రి నాయకత్వంలో రక్షణ రంగాన్ని స్వావలంబన వైపు నడిపించాయని, ఆధునిక సాయుధ దళాలు, స్వదేశీ ఆయుధాలు, రికార్డు స్థాయిలో రక్షణ ఎగుమతులు ప్రపంచ దేశాల విశ్వాసాన్ని పొందాయని రాజ్ నాథ్ సింగ్ సామాజిక మాధ్యమ పోస్ట్ లో పేర్కొన్నారు.

**NSD**

----------------------------

**BIRLA - IIT**

మన దేశ యువత - సాంకేతిక ప్రతిభ ఆవిష్కరణల ద్వారా సమకాలీన సవాళ్లను పరిష్కరించడంలో ప్రపంచ నేతగా ఎదుగుతోందని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా అన్నారు. IIT జోధ్‌పూర్‌లో మాట్లాడుతూ ఓం బిర్లా.... సామాజిక, ఆర్థిక, సాంకేతిక పురోగతిని ముందుకు తీసుకెళ్లడంలో యువత అందిస్తున్న సహకారాన్ని ప్రశంసించారు. దేశ పురోగతికి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోవడం కొనసాగించాలని కోరారు. దేశంలోని యువత ఉద్యోగార్థుల స్థాయి నుండి ఉద్యోగ సృష్టికర్తలుగా మారుతున్నారని, ఈ పరివర్తనలో IITలు కీలక పాత్ర పోషిస్తున్నాయని బిర్లా పేర్కొన్నారు.

**------------- బైట్ ఓం బిర్లా ----------**

**NSD**

----------------------------

**GOYAL-SWITZERLAND**

స్విట్జర్లాండ్‌లో పర్యటిస్తున్న కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రి పియూష్ గోయల్, ఇండియా-**EFTA** వాణిజ్య, ఆర్థిక భాగస్వామ్య ఒప్పందంపై చర్చలు జరిపారు. ఈ ఒప్పందం ప్రకారం భారత్, స్విట్జర్లాండ్ ల మధ్య - వాణిజ్యం, పెట్టుబడులకు అవకాశాలు, భాగస్వామ్యాలకు అనుకూల మార్గాల గురించి చర్చించినట్లు గోయల్ తెలిపారు.

అంతకుముందు, భారత్,  నాలుగు దేశాల యూరోపియన్ బ్లాక్ **EFTA** మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం సెప్టెంబర్ నుండి అమల్లోకి వచ్చే అవకాశం ఉందని మంత్రి పేర్కొన్నారు. ఈ యూరోపియన్ స్వేచ్ఛా వాణిజ్య సంఘంలో ఐస్లాండ్, లీచ్టెన్‌స్టెయిన్, నార్వే, స్విట్జర్లాండ్ ఉన్నాయి.

ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ మంత్రి... ఈనాడు ప్రపంచ దేశాలు భారతదేశాన్ని అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న పెద్ద ఆర్థిక వ్యవస్థగా మాత్రమే కాకుండా, వ్యాపారం చేయడానికి ఉత్తమమైన ప్రదేశంగా గుర్తిస్తున్నాయని అన్నారు.

**----------- బైట్ పియూష్ గోయల్ -----------**

**NSD**

---------------------------

**BREAK**

ఆకాశవాణి వార్తలు వింటున్నారు. మరిన్ని updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ air news_hyd ను ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel ను సబ్ స్క్రైబ్ చేయండి.

-----------------------

**ఐఐటీ-కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్**

భారత్ ప్రపంచ విద్యా కేంద్రంగా ఎదుగుతోందని కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ అన్నారు. సంగారెడ్డిలోని కందిలో హైదరాబాద్  ఇండియన్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (IIT)లో అంతర్జాతీయ యువ శాస్త్రవేత్తల సదస్సు, గ్లోబల్ యంగ్ అకాడమీ వార్షిక సర్వసభ్య సమావేశం ఈ ఉదయం ప్రారంభమైంది. భారత్ లో తొలిసారి జరుగుతున్న ప్రారంభోత్సవ కార్యక్రమంలో కేంద్ర మంత్రి మాట్లాడుతూ.... ప్రపంచంలోనే అతి పెద్ద విద్యా వ్యవస్థల్లో  భారత్ ఒకటని అన్నారు.  జాతీయ విద్యా విధానం 2020 ద్వారా మన విద్యా వ్యవస్థను మరింత సులభతరం చేస్తూ, ప్రపంచ దేశాలతో పోటీపడేలా

తీర్చిదిద్దుతున్నామని చెప్పారు. ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్న విజ్ఞాన అభివృద్ధిలో దేశ యువత ముందుందని అన్నారు. భారత్ వేగంగా ప్రపంచ విద్యా కేంద్రంగా ఎదుగుతోందని, ఇతర దేశాల్లో కూడా తన ప్రభావాన్ని చూపుతోందని ధర్మేంద్ర ప్రధాన్ స్పష్టం చేశారు.

**DESK**

------------------

**AXIOM - 4**

భారత వ్యోమగామి శుభాన్షు శుక్లాను అంతరిక్షంలోకి తీసుకెళ్లే ఆక్సియం-4 మిషన్ ప్రయోగం వాతావరణం అనుకూలంగా లేని కారణంగా ఒక రోజు వాయిదా పడిందని ఇస్రో ఛైర్మన్ వి నారాయణన్ చెప్పారు. ఈ ప్రయోగం రేపు సాయంత్రం ఐదున్నరకు ప్రారంభమవుతుందని సామాజిక మాధ్యమ పోస్ట్ లో ఆయన తెలిపారు. ఈ చారిత్రాత్మక మిషన్ ద్వారా అమెరికా, భారత్, పోలాండ్, హంగేరీకి చెందిన నలుగురు వ్యోమగాములు 14 రోజుల శాస్త్రీయ మిషన్ కోసం అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి వెళ్లడానికి దిగువ భూ కక్ష్యలో ప్రయాణిస్తారు. ఈ సందర్భంగా శుభాంశు శుక్లా మాట్లాడుతూ...

**--------- బైట్ శుభాంశు శుక్లా ----------**

ఆక్సియం-4 మిషన్‌లోని నలుగురు వ్యోమగాములలో భారతదేశానికి చెందిన శుభాన్షు శుక్లా, శు, పోలాండ్‌కు చెందిన స్లావోజ్ ఉజ్నాన్స్కి, హంగేరీకి చెందిన టిబోర్ కాపు, అమెరికాకు చెందిన పెగ్గీ విట్సన్ ఉన్నారు. ఈ వ్యోమగాములు 31 దేశాలకు చెందిన దాదాపు 60 శాస్త్రీయ అధ్యయనాలు నిర్వహిస్తారు. వీటిలో ఇస్రో నేతృత్వంలోని అనేక ముఖ్య పరిశోధన ప్రాజెక్టులు ఉన్నాయని ఆకాశవాణి ప్రతినిధి తెలియజేస్తున్నారు.

**NSD**

---------------------------

**CENTRE - SEZ**

ప్రత్యేక ఆర్థిక మండలాలు – **SEZ** ల కోసం కేంద్ర ప్రభుత్వం పలు విధాన సడలింపులు ప్రకటించింది. ముఖ్యంగా సెమీకండక్టర్లు ఎలక్ట్రానిక్ విడి భాగాలలో హైటెక్ తయారీని ప్రోత్సహించడం లక్ష్యంగా ఈ చర్య తీసుకుంది. పెట్టుబడులను ఆకర్షించడానికి, అడ్డంకులను తొలగించడానికి - అంతర్జాతీయ సెమీకండక్టర్ విలువకు సంబంధించి భారత్ స్థానాన్ని బలోపేతం చేయడానికి ఈ మార్పులు చేశారు. ముఖ్యంగా సెమీకండక్టర్, ఎలక్ట్రానిక్స్ విడి భాగాల తయారీ కోసం SEZ లకు అవసరమైన భూమిని 50 హెక్టార్ల నుండి కేవలం 10 హెక్టార్లకు తగ్గించే SEZ నియమాలు, 2006లోని నియమం 5ని సవరించారు.

**NSD**

----------------------------

## IMD-WEATHER

దక్షిణ, ఈశాన్య రాష్ట్రాలలోని కొన్ని ప్రాంతాలలో ఈరోజు ఉరుములతో కూడిన భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. కర్ణాటక, కేరళ, మాహే, ఒడిశా, రాయలసీమ, తమిళనాడు పుదుచ్చేరి, కారైకల్ లో ఈ రోజు, ఆంధ్రప్రదేశ్ తీరప్రాంతం, అండమాన్, నికోబార్ దీవులు, ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్, మరాఠ్వాడ, రాయలసీమ, మధ్య మహారాష్ట్రలోని కొన్ని ప్రాంతాలలో వచ్చే రెండు రోజుల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.

**NSD**

----------------------------

## NIRMALA- GC MEETING

కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ నిన్న న్యూఢిల్లీలో జరిగిన జాతీయ పెట్టుబడులు, మౌలిక సదుపాయల సంస్థ (NIIF) పాలక మండలి 6వ సమావేశానికి అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో, ఆర్థిక శాఖ మంత్రి ఇతర GC సభ్యులు - NIIF పనితీరు, ప్రస్తుత నిధి కీలక మార్గదర్శకాలపై చర్చించారు.

**NSD**

----------------------------

**ఎండ్**

ఆకాశవాణి వార్తలు సమాప్తం. తిరిగి సాయంత్రం 7 గంటల 5 నిమిషాలకు జాతీయ వార్తలు వింటారు.

-------------------------

**BS** **DP-I**
**10-06-2025**

**PM-DEFENCE SECTOR**

Prime Minister Narendra Modi has highlighted the remarkable transformation in India's defence sector over the last eleven years. In a social media post, the Prime Minister said that the focus has been on both modernisation and achieving self-reliance in defence production. He noted that it is heartening to witness how the people of India have united with a shared resolve to strengthen the nation.

**PRIYA/1017HRS**

The launch of Axiom-4 mission, that would carry India's astronaut Shubhanshu Shukla to space has been postponed by a day due to bad weather. In a social media post, ISRO Chairman V Narayanan said that the targeted time of the launch is 5:30 PM IST tomorrow. This historic mission will carry four astronauts from the US, India, Poland, and Hungary to the International Space Station for a 14-day scientific mission in Low Earth Orbit . The four astronauts on the Axiom-4 mission are Subhanshu Shukla from India, Sławosz Uznański from Poland, Tibor Kapu from Hungary, and Peggy Whitson from the US. The astronauts will carry out around 60 scientific studies from 31 countries, including several groundbreaking research projects led by ISRO.

**<><><>**

Central government has announced a series of policy relaxations for special economic zones (SEZs) aimed at boosting high-tech manufacturing, particularly in semiconductors and electronic components. These changes

are designed to attract pioneering investments, ease regulatory hurdles, and strengthen India's position in the global semiconductor value chain. A key reform involves amending Rule 5 of the SEZ Rules, 2006, which reduces the minimum contiguous land requirement for SEZs dedicated to semiconductor or electronics component manufacturing from 50 hectares to just 10 hectares.

**<><><>**

Lok Sabha Speaker Om Birla has said that India is emerging as a global leader in addressing contemporary challenges through the strength of its young talent and technological innovation. Speaking at IIT Jodhpur, Mr Birla lauded the contribution of India's youth in propelling social, economic, and technological advancement. Highlighting the pivotal role of Indian youth in shaping the nation's progress, he urged them to continue harnessing cutting-edge technology for the betterment of the country. Mr Birla noted that the youth of India are increasingly transitioning from job seekers to job creators, with IITs playing a crucial role in this transformation.

**[S/B-OM BIRLA IIT -30 SECS]**

**BS** **DP-I**

**10-06-2025**

**RAJNATH-DEFENCE**

Defence Minister Rajnath Singh has said that India's defense sector has undergone a historic transformation in the last eleven years under Prime Minister Narendra Modi. In a social media post, Mr. Singh shared that the Prime Minister's leadership has resulted in stronger borders, modern armed forces, indigenous weapons, record defense exports, and global trust, leading the sector towards self-reliance.

**PRIYA/1058HRS**

**RAJADURAI** **DP-I**

**10-06-2025 REV.GOYAL-SWITZERLAND**

Union Commerce and Industry Minister Piyush Goyal, who is on a visit to Switzerland, held deliberations on the India-EFTA Trade and

Economic Partnership Agreement.In a social media post, Mr. Goyal shared that he discussed opportunities, partnerships, and emerging avenues for trade and investment between India and Switzerland stemming from the agreement.

Earlier, the Minister had stated that the free trade agreement between India and the four-nation European bloc EFTA is likely to come into force from September.The European Free Trade Association, or EFTA, comprises Iceland, Liechtenstein, Norway, and Switzerland.

**Talking to the media, the Minister said that today the world recognizes India as not only the fastest-growing large economy in the world but also the best place to do business. He said that India now is the most preferred investment destination. Mr. Goyal further asserted that in the last 11 years, Prime Minister Narendra Modi has taken the country from the fragile five economies to the top five countries.**

**<https://x.com/ANI/status/1932129164380786838>**

**PRIYA/1120HRS**